# క్రైమ్ కౌంటర్

ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం

తెలుగు దినపత్రిక

సంపుటి : 03 సంచిక : 124 బుధవారం 11-02-2026 పేజీలు : 4 వెల : 2/-

Website:- https://www.crimecounter.in/



క్రైమ్ కౌంటర్ News

ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం

తెలంగాణ సూర్యాపేట్ జిల్లా తెలుగు దినపత్రికలో పనిచేయుటకు

రిపోర్టర్లు కావలెను

- జిల్లా బ్యూరోలు
- నియోజక వర్గ ఇన్చార్జీలు

Contact No: 98497 07349


## కోదాడ పట్టణ ప్రజలకు, ఆప్తులకు, ఆత్మబంధువులకు ఉద్యమాభివందనాలతో.



- ఒక్కసారి భావోద్వేగంతో కాకుండా భాధ్యతగా ఆలోచించి ఓటు వేయండి!
- ఈ ఎన్నికలు అధికార దూరహంకారానికి... ప్రజల ఆవేదనకు మధ్య జరుగుతున్న ఎన్నికలు.
- ఈ ఎన్నికలు మోసానికి... గోసకు మధ్య జరుగుతున్న ఎన్నికలు.
- ఈ ఎన్నికలు అన్యాయానికి న్యాయానికి మధ్య జరుగుతున్న ఎన్నికలు.
- ఈ ఎన్నికలు అధర్మానికి ధర్మానికి మధ్య జరుగుతున్న ఎన్నికలు.
- ఈ ఎన్నికలు అవినీతికి నీతికి మధ్య జరుగుతున్న ఎన్నికలు.
- ఈ ఎన్నికలు స్వార్థానికి నిస్వార్థానికి మధ్య జరుగుతున్న ఎన్నికలు.
- ఈ ఎన్నికలు అధికారం బలానికి ప్రజా బలానికి మధ్య జరుగుతున్న ఎన్నికలు.
- ఈ ఎన్నికలు ధన బలానికి జన బలానికి మధ్య జరుగుతున్న ఎన్నికలు.

క్రైం కౌంటర్ న్యూస్ కోదాడ, ఫిబ్రవరి 10 ( జిల్లా బ్యూరో )

ఈ ఎన్నికలు పదవుల కోసం ఆరాటపడే వారికి ప్రజాసేవకై పోరాటం చేసే వారికి మధ్య జరుగుతున్న ఎన్నికలు.

ఈ ఎన్నికలు ఆశకు ఆశయానికి మధ్య జరుగుతున్న ఎన్నికలు.

ఆశతో ఉన్నవాడికి అధికారం ఇస్తే దోచుకుతింటాడు.

ఆశయంతో ఉన్న వాడికి అధికారం ఇస్తే అభివృద్ధి చేసి చూపిస్తాడు.

అందుకే భాద్యతగా ప్రజల ఆవేదనకు అనుగుణంగా మోసపోయి గోస పడుతున్న ప్రజల పక్షాన న్యాయం ధర్మం కోసం నిజాయితీగా నిస్వార్థంగా ప్రజా సేవే లక్ష్యంగా ప్రజా బలంతో ప్రజల పక్షాన ప్రశ్నించే గొంతుకలై పోరాట పటిమ కలిగి ఆశయంతో ప్రజాసేవకు ముందుకు వస్తున్న బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను ఆశీర్వదించండి.రేపు జరిగే మున్సిపాలిటీ ఎన్నికల్లో మీ అమూల్యమైన ఓటును కారు గుర్తుపై వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించి దరహంకార,మోసకారి కాంగ్రెస్ కు బుద్ధి చెబుదాం.. రామరాజ్యం స్థాపనకు కృషి చేద్దాం...కెసిఆర్ గారి నాయకత్వాన్ని బలపరుద్దాం..జై కెసిఆర్ జై తెలంగాణ.

మీ

బొల్లం మల్లయ్య యాదవ్

మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ కోదాడ.

## కోదాడ అభివృద్ధికి వందల కోట్ల నిధులు సిద్ధం.



ఎమ్మెల్యే శ్రీమతి ఉత్తమ్ పద్మావతి.

క్రైం కౌంటర్ న్యూస్ కోదాడ, ఫిబ్రవరి 10 ( జిల్లా బ్యూరో)

కాంగ్రెస్ పాలనలో కోదాడకు సమగ్ర అభివృద్ధి

కౌన్సిలర్లను గెలిపిస్తే అభివృద్ధిని పరుగులు పెట్టిస్తాం.

కోదాడ పట్టణ అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం భారీ నిధులు కేటాయించేందుకు సిద్ధంగా ఉందని కోదాడ ఎమ్మెల్యే పద్మావతి స్పష్టం చేశారు. కోదాడలో రూ.400 కోట్లతో అండర్ డ్రైనేజీ వ్యవస్థ, రూ.14 కోట్లతో ఆధునిక బస్ డిపో, రూ.50 కోట్లతో నవోదయ పాఠశాల, రూ.250 కోట్లతో ఢిల్లీ పబ్లిక్ స్కూల్ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.

అదేవిధంగా డిజిటల్ లైబ్రరీలు, క్రీడా మైదానాలు, వంద పడకల ప్రభుత్వ వైద్యశాల, ఆధునిక లైటింగ్ సిస్టమ్, విస్తృత రహదారులు, నూతన మునిసిపాలిటీ కార్యాలయం, షాదీ ఖానాలు, స్మశాన వాటికల అభివృద్ధికి కూడా అవసరమైన నిధులు తీసుకొస్తామని హామీ ఇచ్చారు. కౌన్సిలర్లను గెలిపించాల్సిన బాధ్యత ప్రజలదైతే, నిధులు తెచ్చి అభివృద్ధి చేయాల్సిన బాధ్యత తనదేనని ఎమ్మెల్యే పద్మావతి పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి, ఎమ్మెల్యే, కౌన్సిలర్లు అందరూ కాంగ్రెస్ వారే అయితే కోదాడ అభివృద్ధి పరుగులు తీస్తుందన్నారు. ప్రజల ఆశీర్వాదాలతో కోదాడను మోడల్ పట్టణంగా తీర్చిదిద్దుతామని ఆమె భరోసా ఇచ్చారు.





## తొగర్రాయి గ్రామం మాదిగ ,యువకులతో సమావేశం.



లిముఖ్య అతిథిగా

బొర్ర భిక్షపతి మాదిగ

ఎమ్మార్పీఎస్, జాతీయ అధికార ప్రతినిధి పాల్గొన్నారు.లి

ఫిబ్రవరి 12న కోదాడ రూరల్, ఘనపవరం - కర్ల రాజేష్ మాదిగ -సంతాప సభ.

క్రైమ్ కౌంటర్ న్యూస్ కోదాడ, తొగర్రాయి. ఫిబ్రవరి 10 ( జిల్లా బ్యూరో)

కోదాడ పట్టణంలోని గాంధీ నగర్ కు చెందిన మాదిగ యువకుడు కర్ల రాజేష్ లాకప్ డెత్ కు ప్రధాన కారకుడైన సురేష్ రెడ్డిని తక్షణమే సస్పెండ్ చేయాలని మరియు ఈ సంఘటనలో పాల్గొన్న పోలీసులందరి మీద చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తు, ఫిబ్రవరి 12న కోదాడ రూరల్, ఘనపవరం - కర్ల రాజేష్ మాదిగ -సంతాప సభ- నిర్వహించడం జరుగుతుంది. ముఖ్య అతిథిగా ఎమ్మార్పీఎస్, వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ గారు పాల్గొంటారు. కోదాడ రూరల్, గ్రామాల నుండి మాదిగ, ప్రజలు, విద్యార్థులు, ప్రజాస్వామ్యవాదులు ప్రతి గ్రామం నుండి పెద్ద ఎత్తున తరలి రావాలని పిలుపు. ఈ కార్యక్రమంన్నీ సమన్వయం చేసి నడిపించిన

ఎంఎస్పి, రాష్ట్ర నాయకులు కొండపల్లి ఆంజనేయులు మాదిగ,

ఎంఎస్పి, రాష్ట్ర నాయకులు యలమర్తి రాములు మాదిగ,

ఈ కార్యక్రమంలో


కోదాడ మండల అధ్యక్షుడు పెదమర్తి వెంకటరావు మాదిగ,

జిల్లా నాయకులు ఉపేంద్రరావు

గ్రామ అధ్యక్షులు గోపాల్ మాదిగ

తదితరులు పాల్గొన్నారు.

## రైలు పట్టాలపై తలపెట్టిన టెకీ



హైదరాబాద్‌లో వరుసగా సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ల ఆత్మహత్యలకు పాల్పడుతుండటం తీవ్ర కలకలం రేపుతోంది. అయితే వేర్వేరు కారణాలతో వేర్వేరు ఘటనల్లో పలువురు టెకీలు.. కొద్దిరోజుల వ్యవధిలోనే బలవన్మరణం చెందడం ఇప్పుడు తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ఇటీవలె ఓ టెకీ పని ఒత్తిడి తట్టుకోలేక ఆత్మహత్య చేసుకోగా.. తాజాగా మరో సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ చనిపోయాడు. రైలు పట్టాలపై తలపెట్టి ప్రాణాలు తీసుకున్నాడు. హైదరాబాద్‌లో సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ల బలవన్మరణాలు పెరుగుతుండటం తీవ్ర సంచలనంగా మారుతోంది. పని ఒత్తిడి, కుటుంబ సమస్యలు, మానసిక ఒత్తిడితో బాధపడుతూ.. తనువు చాలిస్తున్న వారి సంఖ్య పెరగడం తీవ్ర ఆందోళనకు గురిచేస్తోంది. ఆఫీస్‌తోపాటు.. వ్యక్తిగత ఒత్తిడి తట్టుకోలేక ప్రాణాలు విడుస్తున్న వారి సంఖ్య అధికం అవుతోంది. ఇటీవల మియాపూర్ పోలీస్ స్టేషన్‌లో పని ఒత్తిడి తట్టుకోలేక ఓ టెకీ ఆత్మహత్యకు పాల్పడగా..

2 లో

## కోదాడ మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ క్లీన్ షిప్ చేస్తుంది.



కోదాడ పురపాలక సంఘం అభివృద్ధి కాంగ్రెస్ పార్టీ గెలుపుతోనే సాధ్యమవుతుంది.

హస్తం గుర్తుపై ఓటు వేసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలి.

బీసీ సంఘం డివిజన్ అధ్యక్షులు కాసాని శివ.

క్రైం కౌంటర్ న్యూస్ కోదాడ, ఫిబ్రవరి 10 ( గురునాథం జిల్లా బ్యూరో )

సూర్యాపేట జిల్లా కోదాడ నియోజకవర్గం కోదాడ మున్సిపల్ ఎన్నికల సందర్భంగా కోదాడ మున్సిపల్ పరిధిలోని పలు వార్డులలో తెలంగాణ రాష్ట్ర నీటిపారుదల మరియు పౌరసరఫరాల శాఖ మంత్రి నలమాధ ఉత్తంకుమార్ రెడ్డి స్థానిక శాసన సభ్యురాలు శ్రీమతి ఉత్తమ్ పద్మావతి రెడ్డి స్థానిక కాంగ్రెస్ పార్టీ కౌన్సిల్ అభ్యర్థులు, కాంగ్రెస్ నాయకులతో కలిసి ఎన్నికల విస్తృత ప్రచారాన్ని నిర్వహించారు. ఎన్నికల సభలలో మంత్రి మాట్లాడుతూ, కోదాడ మున్సిపాలిటీ అభివృద్ధికి ప్రత్యేక నిధులు మంజూరు చేయించి జిల్లాలోనే ఆదర్శ మున్సిపాలిటీగా ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి తో కలిసి అభివృద్ధి చేస్తానని తెలిపారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ అనేక సమక్షేమ పథకాలు చేపట్టి నిరుపేదలకు అందించి వారి అభివృద్ధి కృషి చేస్తుందని గుర్తు చేశారు. కొత్తరేషన్ కార్డులు, సన్న బియ్యం, ఉచిత విద్యుత్, మహిళలకు ఉచిత, బస్సు , పెన్షన్లు, ఆరోగ్యశ్రీ, రైతు భరోసా, 500/-రూ. లకు గ్యాస్ అలాంటి అనేక సమక్షేమ పథకాలు వాటి ఫలాలను ప్రజలకు అందిస్తున్నామని తెలిపారు. తదనంతరం ఆర్ కృష్ణయ్య బీసీ సంఘ డివిజన్ అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాసాని శివ మాట్లాడుతూ, అర్హులైన ప్రతి ఒక్కరికి సమక్షేమ పథకాలు అందించేలా స్థానిక నాయకులు కృషి చేయాలని తెలిపారు. వార్డుల అభివృద్ధి లక్ష్యంగా నిరంతరం వార్డు ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజలకు సేవకుడిగా మన మంత్రి కృషి చేస్తారని, అన్ని వార్డుల కౌన్సిలర్సను ఆశీర్వదించి హస్తం గుర్తుపై ఓటు వేసి అఖండ ఓట్ల మెజార్టీతో గెలిపించాలని ఓటరు మహాశయులను అభ్యర్థించారు. తెలంగాణ రాష్ట్ర మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, స్థానిక శాసన సభ్యురాలు పద్మావతి రెడ్డి పూర్తి సహాయ సహకారాలతో పెద్ద ఎత్తున నిధులు తీసుకువచ్చి అన్ని వార్డులను అభివృద్ధి చేస్తారని వారు తెలిపారు.

ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ వైస్ చైర్మన్ బుడిగం నరేష్, మరియు వార్డు సభ్యులు షఫీ, ఏజసుద్దీన్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## పాతబస్తీలో భారీ హవాలా నెట్‌వర్క్..



హైదరాబాద్‌లో భారీ హవాలా ముఠా గుట్టురట్టయింది. ఢిల్లీ కేంద్రంగా నడుస్తున్న ఈ హవాలా దందాను హైదరాబాద్ పోలీసులు పట్టుకున్నారు. ఏకంగా రూ.77 లక్షల డబ్బును పట్టుకుని స్వాధీనం చేసుకున్నారు. చించిన నోట్లతో సీక్రెట్ కోడ్ ఏర్పాటు చేసుకుని.. హవాలా సొమ్మును తరలిస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. హవాలా డబ్బును తరలిస్తుండగా పోలీసులకు పట్టుబడిన నిందితులను విచారణ జరపగా.. ఈ భారీ నెట్‌వర్క్ బయటికి వచ్చింది. హైదరాబాద్ పాతబస్తీలో సాగుతున్న హవాలా నెట్‌వర్క్ వెలుగులోకి వచ్చింది. అక్రమ నగదు రవాణాపై ఉక్కుపాదం మోపుతున్న పోలీసులు.. సాధారణ తనిఖీల్లో భాగంగా భారీగా డబ్బును పట్టుకున్నారు. దీంతో వారిని విచారణ చేయగా.. అసలు విషయం బయటికి వచ్చింది. గోషామహల్ ప్రాంతంలో పోలీసులు నిర్వహించిన.. ఆకస్మిక దాడుల్లో భారీగా హవాలా డబ్బు పట్టుబడింది. ఈ ఘటన హైదరాబాద్ నగరంలో తీవ్ర కలకలం రేపింది. కోఠీలోని బేగంబజార్‌లో ముగ్గురు యువకులు.. డబ్బును డెలివరీ చేసేందుకు వెళ్లగా.. ఆ సమయంలో అక్కడ తనిఖీలు నిర్వహిస్తున్న పోలీసులు.. వారిని అదుపులోకి తీసుకుని ప్రశ్నించగా.. ఈ హవాలా ముఠా అక్రమ లావాదేవీల వ్యవహారం బయటికి వచ్చింది. గోషామహల్ పరిధిలో పోలీసులు చేపట్టిన తనిఖీల్లో సుమారు రూ.77 లక్షల నగదును సీజ్ చేశారు. ఈ రూ.77 లక్షలను బేగంబజార్ ప్రాంతంలో ఒక వ్యక్తికి అందించేందుకు ముగ్గురు యువకులు వెళ్లగా.. పక్కా సమాచారంతో మాటువేసి ఆ ముగ్గురిని పోలీసులు పట్టుకున్నారు. ఆ ముగ్గురు నిందితులను అరెస్ట్ చేసిన పోలీసులు.. ఆ డబ్బు గురించి వారిని ప్రశ్నించారు.

2 లో

# కోదాడ ప్రజలారా ఓటరు మహాశయులారా.



ఈ మాటలు నేను రాజకీయాల కోసం
మాట్లాడడం లేదు.
గత రెండేళ్లుగా కాంగ్రెస్ పాలనలో, కోదాడ ప్రజలు అనుభవిస్తున్న బాధలను
చూస్తున్నవాడిగా మీతో మాట్లాడుతున్నాను.
6 గ్యారంటీలు,
420 హామీలతో,
గత రెండేళ్లుగా కాంగ్రెస్ ప్రభుత్వం
మీ నమ్మకాన్ని ఎలా వంచించిందో
మీకు తెలుసు.
ఈ రెండేళ్లలో
కోదాడ ప్రజల జీవనం కంటే, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి దంపతుల
హంగు ఆర్భాటాలు మాత్రమే పెరిగాయి.
వారిని అడ్డం పెట్టుకుని
ప్రజలను బెదిరించి,
దోచుకుని పాలకులకు వాటాలు పంచే,
షాడో ఎమ్మెల్యేల పెత్తనాన్ని కూడా మీరు చూస్తూనే ఉన్నారు.
ఎన్నికల ముందు ప్రజలే మా పిల్లలని
చెప్పిన ఈ పాలకులు; గెలిచాక,
ఏనాడైనా మీ ఇంటి గడప తొక్కారా?
లిమీ బాధ విన్నారా?
మీ కష్టానికి అండగా నిలబడ్డారా?
లేదు.

క్రైం కౌంటర్ న్యూస్ కోదాడ, ఫిబ్రవరి 10 ( జిల్లా బ్యూరో)
ఈరోజు కోదాడ పట్టణ అభివృద్ధిలో
పాలకులు ఘోరంగా విఫలమయ్యారు.
కొత్తగా అభివృద్ధి లేదు,
పైగా గత బీఆర్ఎస్ పాలనపై వివక్ష చూపుతూ
ఎంతోమంది పేద ప్రజల జీవితాలను రోడ్డుమీద పడేశారు. ఈ టూరిస్ట్ పాలకులు.
సామాన్యులకు రక్షణ లేకుండా పోయిన
ఈ కాంగ్రెస్ పాలనలో;
కోదాడలో సామాన్యులపై,
దళిత బిడ్డలపై జరుగుతున్న
అన్యాయాలు, మరణాలను
పెంచి పోషిస్తున్నది ఎవరు
ఈ టూరిస్ట్ పాలకులే కదా.
ఇప్పుడు మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో;
కాంగ్రెస్ పార్టీ చేస్తున్న రాజకీయం ఏంటి?
కిడ్నాప్ రాజకీయాలు,
బెదిరింపులు. బీఆర్ఎస్ సమూలంగా అంతం చేసిన
గుండాగిరి, రౌడీ రాజకీయాలను
కాంగ్రెస్ మళ్లీ పెంచి పోషిస్తుంది.
మున్సిపల్ ఎన్నికల వేళ
కోదాడలోకి అభివృద్ధి రాలేదు, కానీ;
అవినీతి డబ్బు మాత్రం వచ్చేసింది.
వందల కోట్లు, వేల కోట్ల మీ ఓట్లను కొనడానికి సిద్ధమయ్యారు
ఈ టూరిస్ట్ పాలకులు.
ఎలాగైనా గెలవాలని
డబ్బుతో మిమ్మల్ని కొనాలని చూస్తున్నారు,
భయపెట్టి మీ గొంతు నొక్కాలని చూస్తున్నారు,
గెలిచాక నియోజకవర్గాన్ని పట్టించుకోకుండా
దోచుకోవడమే వారి ఏకైక లక్ష్యం కోదాడ ప్రజలారా..
ఒక్కసారి మీ మనసుని మీరు అడగండి,
బీఆర్ఎస్ పాలనలో
మీకు అందని సంక్షేమం ఏది? పేదవాడికి భరోసా లేని రోజు ఏది? ఈ రెండేళ్ల కాంగ్రెస్ పాలనలో
మీ జీవితం మెరుగుపడిందా?
లేదు? మీ కష్టాలు అలాగే ఉన్నాయి. అందుకే?
ఇది సాధారణ ఎన్నిక కాదు?
ఇది మీ ఆత్మగౌరవానికి సంబంధించిన ఎన్నిక,
"డబ్బు పెడితే గెలిచేస్తాం" అనుకునే
ఈ టూరిస్ట్ పాలకుల అహంకారానికి
ఈసారి మీ ఓటుతోనే బుద్ధి చెప్పాలి.
గ్రామపంచాయతీ ఎన్నికల స్ఫూర్తితో,
మున్సిపల్ ఎన్నికల్లో కూడా అలాగే నిలబడండి.
కులం, మతం, పార్టీ బేధం చూడకుండా
సంక్షేమం అందించిన
బీఆర్ఎస్ అభ్యర్థులకు అండగా,
కారు గుర్తుకు ఓటేసి, గెలిపించి..
మీ ఓటుతో కోదాడను కాపాడండి!
కారు గుర్తుకు మన ఓటు
జై తెలంగాణ, జై కెసిఆర్
మీ మల్లన్న.

# పాతబస్తీలో భారీ హవాలా నెట్‌వర్క్..



హైదరాబాద్‌లో భారీ హవాలా ముఠా గుట్టురట్టయింది. ఢిల్లీ కేంద్రంగా నడుస్తున్న ఈ హవాలా దందాను హైదరాబాద్ పోలీసులు పట్టుకున్నారు. ఏకంగా రూ.77 లక్షల డబ్బును పట్టుకుని స్వాధీనం చేసుకున్నారు. చించిన నోట్లతో సీక్రెట్ కోడ్ ఏర్పాటు చేసుకుని.. హవాలా సొమ్మును తరలిస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. హవాలా డబ్బును తరలిస్తుండగా పోలీసులకు పట్టుబడిన నిందితులను విచారణ జరపగా.. ఈ భారీ నెట్‌వర్క్ బయటికి వచ్చింది. హైదరాబాద్ పాతబస్తీలో సాగుతున్న హవాలా నెట్‌వర్క్ వెలుగులోకి వచ్చింది. అక్రమ నగదు రవాణాపై ఉక్కుపాదం మోపుతున్న పోలీసులు.. సాధారణ తనిఖీల్లో భాగంగా భారీగా డబ్బును పట్టుకున్నారు. దీంతో వారిని విచారణ చేయగా.. అసలు విషయం బయటికి వచ్చింది. గోషామహల్ ప్రాంతంలో పోలీసులు నిర్వహించిన.. ఆకస్మిక దాడుల్లో భారీగా హవాలా డబ్బు పట్టుబడింది. ఈ ఘటన హైదరాబాద్ నగరంలో తీవ్ర కలకలం రేపింది. కోఠీలోని బేగంబజార్‌లో ముగ్గురు యువకులు.. డబ్బును డెలివరీ చేసేందుకు వెళ్లగా.. ఆ సమయంలో అక్కడ తనిఖీలు నిర్వహిస్తున్న పోలీసులు.. వారిని అదుపులోకి తీసుకుని ప్రశ్నించగా.. ఈ హవాలా ముఠా అక్రమ లావాదేవీల వ్యవహారం బయటికి వచ్చింది. గోషామహల్ పరిధిలో పోలీసులు చేపట్టిన తనిఖీల్లో సుమారు రూ.77 లక్షల నగదును సీజ్ చేశారు. ఈ రూ.77 లక్షలను బేగంబజార్ ప్రాంతంలో ఒక వ్యక్తికి అందించేందుకు ముగ్గురు యువకులు వెళ్లగా.. పక్కా సమాచారంతో మాటువేసి ఆ ముగ్గురిని పోలీసులు పట్టుకున్నారు. ఆ ముగ్గురు నిందితులను అరెస్ట్ చేసిన పోలీసులు.. ఆ డబ్బు గురించి వారిని ప్రశ్నించారు.

అయితే తమ వద్ద ఉన్న నగదుకు సంబంధించి వారి వద్ద ఎలాంటి ఆధారాలు లేకపోవడంతో వాటిని సీజ్ చేశారు. ఆ ముగ్గురు హవాలా ఏజెంట్లు అని.. పోలీసులు ప్రాథమిక విచారణలో గుర్తించారు. మరోవైపు.. ఈ వ్యవహారంలో నిందితుల వద్ద దొరికిన సగం చించిన రూ.10, రూ.20 నోట్లు పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. సాధారణంగా హవాలా ముఠా.. ఇలా చించిన రూ.10, రూ.20 నోట్లను ఉపయోగిస్తారు. వాటిని టోకెన్ లేదా సీక్రెట్ కోడ్‌గా హవాలా ఏజెంట్లు ఉపయోగిస్తారని పోలీసులు వెల్లడించారు. ఒకే సీరియల్ నంబర్ కలిగిన చించిన నోట్లను డబ్బు ఇచ్చేవారు, తీసుకునే వారు చూపించి.. హవాలా ట్రాన్సాక్షన్‌ను పూర్తి చేస్తారు. ఈ కేసులో విచారణ జరిపిన పోలీసులకు మరిన్ని సంచలన విషయాలు తెలిశాయి. ఈ హవాలా ముఠా.. కేవలం హైదరాబాద్‌కు మాత్రమే పరిమితం కాలేదని.. ఇది దేశ రాజధాని ఢిల్లీ కేంద్రంగా నడుస్తున్నట్లు గుర్తించారు. ఢిల్లీ నుంచి నగదును అక్రమ మార్గాల్లో హైదరాబాద్‌కు తీసుకువస్తున్నట్లు నిందితులు పోలీసుల విచారణలో అంగీకరించినట్లు తెలుస్తోంది. మరీ ముఖ్యంగా హైదరాబాద్‌లోని పలువురు బిజినెస్‌మెన్‌లు తమ అక్రమ బిజినెస్ ట్రాన్సాక్షన్ల కోసం.. ట్యాక్స్ కట్టకుండా ఎగవేసేందుకు ఈ హవాలా డబ్బును ఉపయోగిస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. ప్రస్తుతం ఈ కేసులో ముగ్గురిని అదుపులోకి తీసుకున్న పోలీసులు.. ఈ ముఠాకు చెందిన ఇతర పెద్ద వ్యక్తుల కోసం గాలింపు ముమ్మరం చేశారు.

# రైలు పట్టాలపై తలపెట్టిన టెకీ



హైదరాబాద్‌లో వరుసగా సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ల ఆత్మహత్యలకు పాల్పడుతుండటం తీవ్ర కలకలం రేపుతోంది. అయితే వేర్వేరు కారణాలతో వేర్వేరు ఘటనల్లో పలువురు టెకీలు.. కొద్దిరోజుల వ్యవధిలోనే బలవన్మరణం చెందడం ఇప్పుడు తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ఇటీవలె ఓ టెకీ పని ఒత్తిడి తట్టుకోలేక ఆత్మహత్య చేసుకోగా.. తాజాగా మరో సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ చనిపోయాడు. రైలు పట్టాలపై తలపెట్టి ప్రాణాలు తీసుకున్నాడు. హైదరాబాద్‌లో సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ల బలవన్మరణాలు పెరుగుతుండటం తీవ్ర సంచలనంగా మారుతోంది. పని ఒత్తిడి, కుటుంబ సమస్యలు, మానసిక ఒత్తిడితో బాధపడుతూ.. తనువు చాలిస్తున్న వారి సంఖ్య పెరగడం తీవ్ర ఆందోళనకు గురిచేస్తోంది. ఆఫీస్‌తోపాటు.. వ్యక్తిగత ఒత్తిడి తట్టుకోలేక ప్రాణాలు విడుస్తున్న వారి సంఖ్య అధికం అవుతోంది. ఇటీవల మియాపూర్ పోలీస్ స్టేషన్‌లో పని ఒత్తిడి తట్టుకోలేక ఓ టెకీ ఆత్మహత్యకు పాల్పడగా.. ఇంటర్ చదివే ఇద్దరు పిల్లలతో సహా ఓ మహిళా సాఫ్ట్‌వేర్ ఇంజినీర్.. ఘట్కేసర్-చర్లపల్లి మధ్య రైలు కింద దూకి ప్రాణాలు తీసుకున్న సంఘటనలు రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర దుమారం రేపాయి. ఈ ఘటనల నుంచి ఇంకా తేరుకోకముందే.. తాజాగా మరో సంఘటన హైదరాబాద్‌లో చోటు చేసుకుంది. వై.తరుణ్ అనే 30 ఏళ్ల సాఫ్ట్‌వేర్ ఉద్యోగి.. ఖైరతాబాద్‌లో రైలు పట్టాలపై తల పెట్టి బలవన్మరణానికి పాల్పడ్డాడు. వరంగల్‌కు చెందిన తరుణ్‌కు 2017లో హైదరాబాద్‌కు చెందిన ప్రసన్న అనే యువతితో పెళ్లి జరిగింది. తరుణ్-ప్రసన్న జంటకు 3 ఏళ్ల కుమార్తె కూడా ఉంది. హైదరాబాద్‌లో సాఫ్ట్‌వేర్ ఉద్యోగం చేస్తున్న తరుణ్.. తన భార్య ప్రసన్నతో కలిసి నగరంలోనే తన అత్తాగారింటికి దగ్గర్లో ఒక ఇల్లు అద్దెకు తీసుకుని అందులోనే నివాసం ఉంటున్నారు. అయితే తరుణ్ మానసిక పరిస్థితి సరిగా లేదని పోలీసులు గుర్తించారు. అతడు తనకు ఉన్న మానసిక సమస్యకు గత ఏడాది కాలంగా చికిత్స కూడా తీసుకుంటున్నట్లు గుర్తించారు. ఈ క్రమంలోనే మంగళవారం ఉదయం 11 గంటలకు ఇంటి నుంచి వెళ్లిన తరుణ్.. మళ్లీ తిరిగి రాలేదు. అయితే మధ్యాహ్నం సమయంలో ఖైరతాబాద్ రైల్వే గేటు సమీపంలో రైలు పట్టాలపై తరుణ్ కనిపించగా.. అక్కడే విధుల్లో ఉన్న గేట్‌మెన్ అతడ్ని అక్కడి నుంచి బయటికి పంపించారు. అయితే ఆ ప్రాంతానికి కొద్ది దూరంలోనే తరుణ్ రైలు పట్టాలపై తలపెట్టాడు. ఈ క్రమంలోనే నాంపల్లి వైపు వెళ్తున్న రైలు.. తరుణ్ పైనుంచి దూసుకెళ్లడంతో అతడి తల, మొండెం రెండుగా తెగిపడ్డాయి. ఈ విషయం తెలుసుకున్న రైల్వే పోలీసులు.. సంఘటనా స్థలానికి చేరుకున్నారు. అదే సమయంలో తరుణ్ పక్కన పడి ఉన్న సెల్‌ఫోన్ రింగ్ అయింది. ఆ ఫోన్ లిఫ్ట్ చేసి మాట్లాడిన రైల్వే పోలీసులకు అతడి వివరాలు తెలిశాయి. దీంతో వారికి సమాచారం ఇచ్చి.. తరుణ్ మృతదేహాన్ని పోస్ట్‌మార్టం కోసం ఉస్మానియా ఆస్పత్రి మార్చురీకి తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న నాంపల్లి జీఆర్పీ పోలీసులు.. దర్యాప్తు చేస్తున్నారు. ఇక ఇటీవలె మియాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని బీకే ఎన్‌క్లేవ్‌లో నివసించే సతీష్ అనే టెకీ ఆత్మహత్య చేసుకున్నాడు. ఆంధ్రప్రదేశ్ అమలాపురానికి చెందిన సతీష్.. గచ్చిబౌలిలోని ఒక సాఫ్ట్‌వేర్ కంపెనీలో ఉద్యోగం చేస్తున్నాడు. సతీష్‌కు గత సంవత్సరమే పెళ్లి కాగా.. ప్రస్తుతం తన తమ్ముడితో కలిసి హైదరాబాద్‌లో నివసిస్తున్నాడు. సతీష్ భార్య సంక్రాంతికి ఇంటికి వెళ్లగా ఇంకా తిరిగిరాలేదు. ఈ క్రమంలోనే సతీష్ తన రూంలో ఉరేసుకుని చనిపోయాడు. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన మియాపూర్ పోలీసులు.. పనిఒత్తిడి భరించలేక చనిపోయినట్లు పేర్కొన్నారు.

# తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగులకు గుడ్‌న్యూస్..



తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగులకు, ఉపాధ్యాయులకు, రిటైర్డ్ ఉద్యోగులతు త్వరలోనే కొత్త హెల్త్ స్కీం ప్రారంభం కానుంది. ఈ మేరకు రేపు సీఎస్ ఆరోగ్యశ్రీ ట్రస్టు సీఈవోతో కీలక సమావేశం జరగనుంది. ఉద్యగుల బేసిక్ శాలరీలో 1.5 శాతం కాంట్రిబ్యూషన్ చెల్లించేలా మార్గదర్శకాలు జారీ చేయనున్నట్లు సమచారం. తెలంగాణలోని ప్రభుత్వ ఉద్యోగులకు రేవంత్ సర్కార్ గుడ్‌న్యూస్ చెప్పింది. అన్ని శాఖల ప్రభుత్వ ఉద్యోగులతో పాటు ఉపాధ్యాయులు, రిటైర్డ్ ఉద్యోగులకు త్వరలో కొత్త ఆరోగ్య పథకం అమల్లోకి తీసుకొచ్చేందుకు యత్నిస్తోంది. ఈ మేరకు ఈనెల 12న ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు నేతృత్వంలో ఆరోగ్యశ్రీ ట్రస్టు సీఈవోతో పాటు ఇతర ఉన్నతాధికారులు, పలు ఉద్యోగ సంఘాలతో సెక్రటేరియట్‌లో కీలక సమావేశం నిర్వహించనున్నారు. ఇప్పటికే కొనసాగుతున్న పాత పథకంలో ఉన్న పలు లోపాలను సవరించి కొత్త పథకానికి రేవంత్ సర్కార్ శ్రీకారం చుట్టేందుకు రంగం సిద్ధం చేసింది. దీన్ని 'న్యూ ఎంప్లాయిస్ హెల్త్ స్కీం'గా దీన్ని పరిగణిస్తారు. ఈ పథకాన్ని అమలు చేసేందుకు ఎంప్లాయీ హెల్త్ కేర్ ట్రస్ట్ (EHCT) ఏర్పాటు కానుంది. ప్రస్తుతం రాజీవ్ ఆరోగ్యశ్రీ ట్రస్టు ద్వారా ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులు, విశ్రాంత ఉద్యోగులకు నగదు రహిత ఆరోగ్య సేవలను అమలు చేస్తున్నారు. ఇప్పటివరకు ఈ సేవలను పూర్తి ఉచితంగా అందించినప్పటికీ అవి నామమాత్రంగా ఉంటున్నాయి. ఇక ప్రైవేటు ఆసుపత్రులకు బకాయిలు సకాలంలో చెల్లించకపోవడంతో ఉద్యోగుల హెల్త్ కార్డులు హాస్పిటల్స్‌లో సరిగ్గా చెల్లుబాటు కావడం లేదు. మొదట తమ జేబు నుంచి డబ్బులు పెట్టుకొని బిల్లులు చెల్లించి రీయింబర్స్‌మెంట్‌కు అప్లయ్ చేసుకున్నా బిల్లుల్లో సగం మొత్తం కూడా తిరిగి వెనక్కి రావటం లేదు.

కొత్తగా అమలు చేయనున్న న్యూ ఎంప్లాయిస్ హెల్త్ స్కీం పథకంలో ఉద్యోగుల బేసిక్ నుంచి ఒకటిన్నర శాతం నగదు భాగస్వామ్యంతో కొత్త మార్గదర్శకాలు సర్కార్ విడుదల చేయనుంది. అందుకు ఇప్పటికే ఏర్పాట్లు పూర్తి చేశారు. ఉదాహరణకు ఒక ప్రభుత్వ ఉద్యోగికి రూ.50 వేల బేసిక్ ఉంటే అందులో ఒకటిన్నర శాతం అంటే నెలకు రూ.750 వరకు కొత్త పథకంలో సదరు ఉద్యోగి కాంట్రిబ్యూషన్‌గా చెల్లించాల్సి ఉంటుందని తెలిసింది. గురువారం జరిగే సమావేశంలో ఈ కొత్త పథకంపై పూర్తి స్పష్టత రానుంది. తొలుత ఈ పథకాన్ని ఇన్సూరెన్స్ విధానంలో అమలు చేయాలనుకున్నా.. తర్వాత ట్రస్టు విధానంలోనే అమలు చేసేందుకు ప్రభుత్వం డిసైడ్ అయింది. రాజీవ్ ఆరోగ్యశ్రీ ట్రస్టు పర్యవేక్షణలోనే ఇది కూడా కొనసాగనున్నట్లు అధికారులు వెల్లడించారు.